**ప్రజల మాట ప్రగతి బాట**

# ఎల్బీ నగర్ నియోజకవర్గం




రాజీవ్‌గాంధీనగర్‌లో ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి హారతులు ఇస్తూ, గజమాలతో సన్మానించి స్వాగతం పలికిన బస్తీవాసులు, నాయకులు



ఇంద్రప్రస్థకాలనీలో పాదయాత్ర నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

- ఇంటింటికీ వెళ్తున్న శ్రేణులు
- ప్రభుత్వ పథకాలు, మ్యానిఫెస్టోపై చర్చ
- కారు గుర్తుకు ఓటేయాలంటూ అభ్యర్థన
- కేసీఆర్‌నే సీఎం చేసుకుందామంటూ పిలుపు

# జన హోరు ప్రచార జోరు

హ్యాట్రిక్ సీఎం కేసీఆరే..

## దూకుడు పెంచిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్ జోన్‌బృందం, నవంబర్ 18: ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ ప్రచారం ఉవ్వెత్తున సాగుతోంది. ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రచారానికి ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలుకుతున్నారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో పాదయాత్రలు, జీపుయాత్రలతో ఇంటింటి ప్రచారం చేయడంతో పాటు ఆత్మీయ సమ్మేళనాలతో బీఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రచారాన్ని ఉరకలెత్తిస్తున్నారు. కొత్తపేట డివిజన్‌లోని రాజీవ్‌గాంధీనగర్, భరత్‌నగర్ బస్తీలతో పాటు ఆర్టీసీ కాలనీ, శివగంగా కాలనీ, శ్రీశంకర్‌నగర్, శ్రీనివాస్‌నగర్ తదితర కాలనీల్లో నిర్వహించిన పాదయాత్రకు పార్టీ శ్రేణులతో పాటు బస్తీ వాసులు ఆత్మీయంగా పలుకరించి ఘన స్వాగతం పలికారు.

### అభివృద్ధి.. బీఆర్‌ఎస్ గెలుపునకు నాంది

ఎల్బీనగర్ నియోకవర్గంలో ఐదు సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి, సంక్షేమమే బీఆర్‌ఎస్ గెలుపునకు నాంది పలుకుతుందని బీఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. రెండు దశాబ్దాలుగా ఎన్నికల హామీలుగా ఉన్న ప్రధాన సమస్యలను సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో పరిష్కారం చేశాననాన్నరు. కాంగ్రెస్, బీజేపీలకు ఎన్నికల్లో ఇచ్చేందుకు హామీలు లేక, అసత్య ఆరోపణలతో పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. నియోజకవర్గం ఎల్లలు తెలియని, ప్రజల సమస్యలు తెలియని నాయకులు ఈ ఎన్నికల బరిలో నిలిచారని, ప్రజలు నిజమైన, ప్రజాసేవ చేసే నాయకులను గుర్తించి గెలిపించాలన్నారు. బీఆర్‌ఎస్‌కు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్, నాయకులు విశ్వేశ్వర్‌రావు, మహేశ్‌రెడ్డి, ఉదయ్ గౌడ్, విజయగౌడ్, శ్వేతారెడ్డి, మల్లెపాక యాదగిరి, జోగు నాగేశ్, ఇటిక్యాల యాదగిరి, దీప్‌లాల్, బాలాజీ, యాసిన్, బట్టు అంజయ్య, గాలయ్య, రామకృష్ణ, సాయిలు, రాజేశ్, నాగరాజు, దీపక్ సింగ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

### ప్రతిపక్షాలను నమ్మి మోసపోవద్దు..

ప్రతిపక్షాలను నమ్మి మోసపోవద్దని, ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని మరోసారి తనను గెలిపించి ఆశీర్వదించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. శనివారం కొత్తపేట డివిజన్‌లోని రాజీవ్‌గాంధీనగర్, భరత్‌నగర్, ఆర్టీసీ కాలనీ, శివగంగా కాలనీ, శ్రీశంకర్‌నగర్ తదితర కాలనీల్లో ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పాదయాత్రతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదే విధంగా బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని వైదేహీనగర్‌లో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సాగర్‌రెడ్డి, లక్ష్మీప్రసన్నన్న, డివిజన్ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్, కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, విశ్వేశ్వర్‌రావు, మహేశ్‌రెడ్డి, దీప్‌లాల్, మల్లెపాక యాదగిరి, జోగు నాగేశ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్ అభ్యర్థి సుధీర్‌రెడ్డి గెలుపు ఖాయం

ఎల్బీనగర్, నవంబర్ 18: ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడి ఘన విజయం ఖాయమని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా తెలిపారు. బీఆర్‌ఎస్ చైతన్యపురి డివిజన్ అధ్యక్షుడు తోట మహేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలు బీఆర్‌ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. ప్రజలకు అందుబాటులో లేని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల్లో ఏం మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. ఎల్బీనగర్ నియోజకవర్గానికి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా బీఆర్‌ఎస్ అభ్యర్థి సుధీర్‌రెడ్డి విశ్వనగర హంగులతో అభివృద్ధి చేశారన్నారు. ప్రజలందిరి వద్దకు నిత్యం వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కారం చేసిన నేతగా సుధీర్‌రెడ్డి చిర పరిచితుడని, సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు శరత్‌చంద్ర, నాగలక్ష్మితో పాటు పలువురు పాల్గొన్నారు.



చైతన్యపురిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, డివిజన్ అధ్యక్షుడు తోట మహేశ్‌యాదవ్ తదితరులు

**PUBLIC NOTICE**

The public in general are hereby informed that my client Sri Sonkamble Rohit S/o S.Karan and 2) Smt Sonkamble Sangeetha W/o Sonkamble Karan Both R/o 16-2-145/11/G2/ Sujatha Apartments, Dayanand Nagar Malakpet Hyderabad, entered into an agreement of sale with Sri Budharaju Srinivas Raju, S/o Budharaju Venkata Raju, R/o. 1-8-168/2, Ganesh Puri, Road No 5 Near chaitanyapuri Colony, Dilshuknagar, Hyderabad for purchase of House bearing No 1-8-168/2 (Plot No E/2/B), in survey no 211, admeasuring 120 sq yards , or 100.00 Sq Mts, situated at Ganesh Puri Colony Near chaitanyapuri Colony Kothapet village Uppal Mandal, Ranga Reddy District and paid part of the sale consideration. Any person having any interest or right or title or power of attorney or any objection in respect of the said property may contact the under singed along with relevant documents within seven days from the date of this publication if no objections received my client will proceed further and conclude the sale transaction. Any objections received thereafter will not be entertained.

Sd/- **Dr. A. Vijay Saradhi.** ADVOCATE
H.No. 16-2-146/5/B/503,
Parimala Vihar, Dayanand Nagar,
Malakpet, Hyderabad
Cell: 9000933945

This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of poll

**Format C-1**

(for Candidate to publish in Newspapers, TV)

**Declaration about Criminal Cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **DEVIREDDY SUDHIR REDDY,** D.No. 16-2-742/1F/17/A, VENKATADRI NAGAR, ASMANGADH, HYDERABAD-500036.

Name of political party: **"BHARAT RASHTRA SAMITHI"**

(Independent candidates should write “Independent” here)

Name of Election: **GENERAL ASSEMBLY ELECTIONS - 2023**

*Name of Constituency: **049 – LAL BAHADUR NAGAR ASSEMBLY CONSTITUENCY**

**I DEVIREDDY SUDHIR REDDY** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of the Court | Case No and dated | Status of Case (s) | Sections (s) of Acts Concerned and brief description of offence (s) |
|---|---|---|---|---|
| 1. | Hon’ble Judicial Magistrate No. VI, Madurai. | STC. No. 7026 of 2022, Registration Date. 19-10-2022 | Pending | C.R.P.C. Sec. 200, I.P.C. Sec. 499, 500. DEFAMATION |
| NIL | NIL | NIL | NIL | NIL |
| NIL | NIL | NIL | NIL | NIL |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of the Court & date(s) of order (s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| NIL | NIL | NIL | NIL |
| NIL | NIL | NIL | NIL |
| NIL | NIL | NIL | NIL |

* In the case of election to council of States or election to Legislative council by MLAs/ mention the election concerned in place of name of constituency

Sd/-
**DEVIREDDY SUDHIR REDDY**